మారుతినగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 3: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మారుతినగర్‌లో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి మారుతి నగర్‌లో రోడ్లు గుంతలమయయ్యాయని, పైపు లీకేజీలతో రోడ్లపై నీరు ప్రవ హిస్తుందని, వీధి కుక్కల బెడద పెరిగిందని, వాకింగ్ ట్రాక్‌లో చెత్తతో నిండిపోయిం దని ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది నామ మాత్ర పనులు చేస్తున్నా రని, మెయిన్ రోడ్డు తప్పా కాలనీలోని వీధులను శుభ్రం చేయటం లేదని ఆరోపిం చారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మారుతి నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, సభ్యులు రామకృష్ణ, అశోక్, ప్రవీణ్ కుమార్, లంబ శ్రీను, సంజీవ తదితరులు ఉన్నారు.

బాల్‌బాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ సత్తాను చాటాలి

● తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలుపాలి ● క్రీడాకారులకు ఎమ్మెల్యే బండారి అభినందనలు

కాప్రా, డిసెంబర్ 4: ఫెడరేషన్ కప్ బాల్‌బాడ్మింటన్ క్రీడల్లో తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలుపాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. కర్ణాటకలోని కుశల్‌న గర్,కొడుగు జిల్లాలో ఈనెల 6 నుంచి 8వరకు జరిగే 8వ ఫెడరే షన్ కప్ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు ఎంపి కైన తెలంగాణ జట్టుకు నాలుగు రోజులపాటు నిర్వహించిన సన్న ద్ధత శిబిరం ముగింపు రోజున వివిధ జిల్లాలనుంచి శిబిరానికిఎం పికైన బాల్ బాడ్మింటన్ క్రీడాకారులను ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కలిసి పరిచయం చేసుకొన్నారు. వారితో ముచ్చటించి, అభి నందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవా సుల అభ్యర్థన మేరకు బాల్‌బాడ్మింటన్ కోర్టుకు సీసీకెమెరాలు, కాంపౌండ్‌వాల్, టాయిలెట్స్ నిర్మా ణం చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, తెలంగాణ బాల్‌బాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వీవీ రమణ, ప్రతినిధులు రామకృష్ణారావు, రవీంద ర్‌గౌడ్, వీరభద్రరావు, దుర్గయ్య, రవీందర్, సాయినాథ్‌గౌడ్, సూర్యనారాయణ, సుబ్బారావు, సోమయ్యచారి, బాల్‌బాడ్మింటన్ క్రీడాకారులు, సంఘం ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



పీహెచ్‌సీల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, డిసెంబర్ 4: ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎంహె చ్‌వో డాక్టర్ రఘునాథ్‌స్వామి కోరారు. తుర్కపల్లికి మం జూ రైన పీహెచ్‌సీ (తాత్కాలిక) భవనాన్ని బుధవారం ప్రా రం భించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రజా సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం శామీర్‌పేటలో కొనసా గుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సివిల్ దవాఖానగా మార్పు చెందిందన్నారు. ఆ స్థానంలో ఉన్న పీహెచ్‌సీని తుర్కపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కవిత వేణుగోపాల్ రెడ్డి ఎంతో శ్రమించి తుర్కప ల్లికి తీసుకురావడం జరిగింద న్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో 6 పడకల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించా మన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింహులు యాదవ్, మాజీ సర్పంచ్‌లు కవిత వేణుగోపాల్‌రెడ్డి, వెంక టేశ్, బాల్‌నర్సింహ, కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు జైపా ల్‌రెడ్డి, రమేశ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, ఏఐసీసీ మాజీ ఉపాధ్యక్షుడు ఉద్దెమర్రి నర్సింహారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు శోభ, సత్యవతి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కోణం శ్రీకాంత్, ప్రోగ్రా మ్ అధికారులు శ్రీదేవి, సరస్వతి, మెడికల్ అధికా రులు హర్షద్, పద్మావతి, శ్వేత, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ రవీందర్, వైద్యులు గోపి ఆయూష్, శృజన్, హెలెన్, పీహె చ్‌సీ సిబ్బంది, పాల్గొన్నారు.

తుర్కపల్లిలో పీహెచ్‌సీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రఘునాథ్‌స్వామి, ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్.



బ్రిడ్జి నిర్మాణం కోసం కొనసాగుతున్న నిరాహార దీక్ష

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4: ఘట్‌కేస ర్‌లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పలు వురు నాయకులు బుధవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొని నిరసన తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మా ణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో మండల రెడ్డి సంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, విక్రాంత్‌రెడ్డి, విక్రమ్ రెడ్డి, మహిపాల్ రెడ్డిలు కూర్చున్నారు.

దీక్షకు మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు ఎండీ. సిరాజ్, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బేతాళ నర్సింగ్ రావు గడీల సంజీవ రెడ్డి, అర్జున్, అభిమన్యు గౌడ్, అంజ నేయులు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రామిరెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు

ఘట్‌కేసర్,నవంబర్4: ప్రజల ఆరోగ్యానికి పెద్దపీటను వేస్తూ ఏర్పాటు చేసిన పల్లె దవాఖానలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతుందని పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని పల్లె దవాఖా నను బుధవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా దవాఖానలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఆయన ప్రజలను, వైద్యులను అడిగి తెలుసుకు న్నారు. రోజువారిగా రోగుల ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దవా ఖాన రికార్డులు పరిశీలించారు.

సీసీ కెమెరాల నిర్వహణకు విరాళం

శామీర్‌పేట,డిసెంబర్4: సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణతో భద్రత మరింత పటిష్టం అవుతుందని డీఐ గంగాధర్ అన్నారు. అలియాబాద్ మాజీ సర్పంచ్ కుమా ర్‌యాదవ్ ఆధ్వర్యంలో హెచ్‌బీఎల్ సంస్థ పీఆండ్‌ఏ సీనియర్ మేనేజర్ చిరంజీవి రూ.65 వేలు శామీర్‌పేట పోలీసులకు సీసీ కెమెరాల నిర్వహణ నిమిత్తం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్‌యాదవ్, ఎస్ఐ పరశురామ్, మాజీ వార్డు సభ్యుడు గోపి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో మహారుద్రహోమం

కీసర, డిసెంబర్ 4: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మహారుద్రహోమా న్ని బుధవారం నిర్వహించారు. కీసరగు ట్టలో కార్తీకమాసోత్సవం వేడుకలు ముగియడంతో ఉదయం కీసరగుట్ట ఆలయంలో రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశానుసారం మహారుద్రహోమం, గణపతి హోమం, అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డి, ఆలయ వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

రేపు కీసరలో అంబేద్కర్ వర్ధంతి

కీసర, డిసెంబర్ 4: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఈనెల 6వ తేదీన ఉదయ 9గంటలకు కీసర ప్రధాన చౌరస్తాలో నిర్వహి స్తున్నామని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్య దర్శి తుడుం శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు మూడుచింతలపల్లిలో సాయిల్ హెల్త్ డే

శామీర్‌పేట, డిసెంబర్ 4: ప్రపంచ సాయిల్ హెల్త్ డేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ కోరారు. గురువారం ఉదయం 9 గంటలకు మూడుచింతలపల్లి రైతువేదికలో సాయిల్ హెల్త్ డే నిర్వహిం చనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

తూంకుంట మున్సిపాలిటీ పేరు మార్చాలని వినతి

శామీర్‌పేట, డిసెంబర్ 4: తూంకుంట మున్సిపాలిటీ పేరును శామీర్‌పేట–తూం కుంట మున్సిపాలిటీగా పేరు మార్చాలని దేశం వెంకటేశ్‌గౌడ్, విలసాగరం రమేశ్, రవిలు కోరారు. ఈ మేరకు తూంకుంట మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యా లయంలో బుధవారం వినతి పత్రాలను అందజేశారు. శామీర్‌పేట మండలం ఏర్పాటు నుంచి శామీర్‌పేటను గుర్తుపట్టనివారు లేరన్నారు. శామీర్‌పేటలోని కొంత భాగం తూంకుంట మున్సిపాలిటీగా ఏర్పాటు కాగా ప్రస్తుత ప్రభుత్వం శామీర్‌పేట, బాబాగూడ, బొమ్మరాశిపేట గ్రామాలను తూంకుంటలో విలీనం చేసిన విషయం తెలిసిందే అన్నారు. దాదాపు 30 సంవత్సరాలకు పైగా శామీర్‌పేట మండల కేంద్రంగా, శామీర్‌పేటలో తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆరోగ్య కేంద్రం, జూలాజికల్ పార్క్ ఉన్నాయని నేడు తూంకుంటలో పార్టుగా శామీ ర్‌పేటను వార్డు కార్యాలయంగా కాకుండా తూంకుంట మున్సిపాలిటీకే శామీర్‌పేట–తూంకుంట మున్సిపాలిటీగా పేరు మార్చాలని కోరారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

జవహర్‌నగర్, డిసెంబర్ 4: జవహర్‌నగర్ ప్రగతికి పెద్దపీట వేస్తామని మేయర్ శాంతి అన్నారు. జవహర్‌న గర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శాంతి అధ్యక్ష తన బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ కార్పొరేషన్‌లో సమ స్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, పచ్చ దానికి అత్యధిక ప్రాధాన్యనిస్తున్నామని అన్నారు. ప్రతి డివిజన్‌కు రూ.10లక్షలు, మున్సిపల్ సిబ్బంది సామగ్రి కోసం 15వ ఫైనాన్స్ నుంచి రూ.15లక్షలు, బోర్‌మో టార్స్ రిపేర్‌కోసం రూ.6లక్షలు కేటాయించగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిష నర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, డీఈఈ మాధవచారి, మేనేజర్ నగేష్, మున్సిపల్, రెవెన్యూ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాప్రా: మల్లాపూర్ బాబానగర్ సయ్యద్ మహమ్మద్ షావలి దర్గాలో జరిగిన 29వ ఫాతియా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ హోంశాఖమంత్రి, ఎమ్మెల్సీ మహమూద్‌అలీ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేంద ర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బద్రుద్దీన్, సాయిజెన్‌శేఖర్,షేక్ అహ్మద్ ఖాద్రి, షేక్‌గులామ్‌షా తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

జవహర్‌నగర్, డిసెంబర్ 4: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరి ధి వికలాంగుల కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సబ్ ఇన్‌స్పెక్టర్ రామునాయక్ కథనం ప్రకారం ... జవహర్‌నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీలోని మైదా నంలో ఓ మగవ్యక్తి చనిపోయా డని స్థానికులు గుర్తించారు. వెంటనే 100కు డయల్ చేయగా... పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి 30–35ఏండ్ల వయసు ఉంటుందని, నలుపురంగు టీషర్టు, బ్లూకలర్ నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. మైదానంలో నిద్రకు ఉపక్రమించగా గుర్తు తెలియని వాహనం తలపై వెళ్లి ఉండొ చ్చని, భిక్షటాన చేసే వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదే హాన్ని గాంధీ దవాఖానకు తర లించారు. కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిపిన వారు 8712 579961 నంబర్‌లో సంప్రదిం చాలని సీఐ తెలిపారు.

నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్,డిసెంబర్4: అన్నోజిగూడలో విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన నారా యణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్ బుధవారం డిమాండ్ చేశారు. ర్యాంకుల కోసం ఒత్తిడి తీసు కురావడంతో అనుష్‌నాయక్ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన తెలి పారు. దీంతో కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నకార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

కాప్రా, డిసెంబర్ 4:మల్లాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆ డివి జన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కాప్రాసర్కిల్ ఇంజి నీరింగ్ అధికారులను కోరారు. బుధవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో కాప్రాసర్కిల్ డీఈఈ రూప, ఏఈ స్రవంతిలతో కార్పొరేటర్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. డివిజన్ పరిధిలోని ఓల్డ్‌మల్లాపూర్‌తో పాటు వివిధ కాలనీల్లో చేపట్టాల్సిన సీసీరోడ్ల పనులు, ఎలిఫెంటా సర్కిల్ వద్ద, ధీమ్‌పార్కులో చేపట్టాల్సిన అభివృద్ధి పను లకు నిధుల మంజూరు కోసం తగిన చర్యలు తీసుకోవా లని, వివిధ పనులు టెండర్ దశ పూర్తి చేసుకొని పనులు మొదలయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఇంజినీరింగ్ అధికారులను కోరారు.

విద్యార్థులు కరాటేలో రాణించాలి

శామీర్‌పేట,డిసెంబర్ 4 : విద్యార్థులు కరాటేలో రాణించాలని ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు, పాఠశాల కరస్పాండెంట్ గోనె హనుమం త్‌రెడ్డి అన్నారు. నేషనల్ లెవల్ కరాటె ఛాంపియన్‌షిప్‌లో బంగారు, వెండి పతకాలు సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాల ప్రాంగ ణంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవం బర్ 28 నుంచి డిసెంబర్ 1 వరకు పూణేలో జరిగిన నేషనల్ లెవల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీ విజ్ఞాన భారతీ హై స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న టి.సంతోష్‌గౌడ్ 2 బంగారు మెడల్స్, 4వ తరగతి దీపక్‌కుమార్ 1 వెండి పతకాలను సాధించారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ జంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, కరాటే మాస్టర్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

కీసర: కీసరగుట్టలో బుధవారంతిరుపతయ్య గురుస్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషే కాలను నిర్వహించారు.

మజ్దూర్ యూనియన్ గెలిపించండి

మేడ్చల్, డిసెంబరు 4: దక్షిణ మధ్య రైల్వే ట్రేడ్ యూనియన్ ఎన్ని కల్లో భాగంగా మేడ్చల్‌లో బుధవారం జరిగిన రైల్వే ఎన్నికల తీరును రైల్వే మజ్దూర్ యూనియన్ హైదరాబాద్ డివిజన్ కార్యదర్శి గోపాల కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షే మానికి కృషి చేస్తున్న మజ్దూర్ యూనియన్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

రోడ్డుకు మరమ్మతులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4: ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న కారణంగా వాహనాలరాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి బుధవారం రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఘట్‌కేసర్ పట్ట ణంలో బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున వాహనాల రాకపోకలు తీవ్ర ఇబ్బందులు కలు గుతుండటంతో మరమ్మతులు చేయించాలని రిలే నిరాహార దీక్షకు వచ్చిన మాధవరె డ్డిని స్థానికులు కోరారు. స్థానికుల కోరిక మేరకు వెంటనే స్పందించి జేసీబీలతో మర మ్మతు చర్యలు చేపట్టారు.దీంతో వాహనదారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

శామీర్‌పేట, డిసెంబర్ 4: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్, మాజీ రైతుబంధు మండల చైర్మన్ కంటం కృష్ణారెడ్డి సూచించారు. మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో బుధవాం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 125 మందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారు 40 మందిని దవాఖానకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వినయ్, షాకీర్, సుచరిత, నిఖిత, నవ్య, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సత్యనారాయణ, శేఖర్, బాబు, రాకేష్, సాయి, సుకేష్, మానస, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా నాగారం మున్సిపాలిటీ

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 4: అభివృద్ధికి చిరునామా నాగారం మున్సిపాలిటీ అని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు శ్రీ గణేష్ నగర్ కాలనీలో రూ.9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధ వారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్, కమిషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మి, నాయకులువేణుగోపాల్,కాలనీవాసులు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద నోటీసు
Ref.No.AFC/Sarfaesi Act Notice/Rule 8(6)/2024-25/ తేది : 04.12.2024

దిగువ వారికి,
శ్రీ కపిల్ రెడ్డి లక్ష్మీపూర్ తండ్రి శ్రీ నారాయణ్ రెడ్డి లక్ష్మీపూర్, నివాసం: ఫ్లాట్ నెం.309, 2వ అంతస్తు, SLN అర్బన్ బ్లాక్, సర్వే నెం.575, కోంపల్లి, హైదరాబాద్–500067.
డియర్ సర్/ మేడమ్
విషయం: M/s స్నెక్లమ్ బయోసైడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రుణ ఖాతాలో బకాయి మొత్తం చెల్లించుట కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8(6) క్రింద తుది ప్రకటన.
రిఫరెన్స్: 1) రుణ ఖాతా నెం: RW00483801 2) డిమాండ్ నోటీసు తేది: 02-05-2024
3) స్వాధీనతా ప్రకటన తేది: 05-07-2024 మరియు 09.07.2024
M/s స్నెక్లమ్ బయోసైడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రుణ ఖాతాలో బకాయిలను తిరిగి చెల్లించనందువల్ల రుణ ఖాతా NPAగా ప్రకటించబడినది.
SARFAESI చట్టం, 2002లోని నిబంధనల క్రింద APSFC అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 60 రోజులలోగా రుణ బకాయి మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించాల్సిందిగా డిమాండ్ చేస్తూ పైన తెలిపిన రిఫరెన్స్ (2) క్రింద SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేశారు. పైన తెలిపిన రిఫరెన్స్ (2) క్రింద నోటీసు జారీ చేసినప్పటికీ రుణ బకాయి చెల్లించలేదు. అందువల్ల, దిగువ సంతకందారు సెక్యూర్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు మరియు పైన తెలిపిన రిఫరెన్స్ (3) క్రింద SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేశారు. పైన తెలిపిన రిఫరెన్స్ (3) క్రింద నోటీసు జారీ చేసినప్పటికీ కూడా రుణగ్రహీత/హ్యూరిటీ రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు జారీ తేదీ నుండి 30 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో పై రిఫరెన్స్ (2) క్రింద నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించనట్లయితే, SARFAESI చట్టం, 2002 మరియు SI(E) రూల్స్ 2002లోని నిబంధనల క్రింద క్యాప్షన్స్ యూనిట్ రుణ ఖాతాలో రుణ బకాయి మొత్తాన్ని రాబట్టుకొనుటకు ఆస్తుల అమ్మకం కొరకు తదుపరి చర్యలను అధీకృత అధికారి చేపడతారని రుణగ్రహీత/హ్యూరిటీ/హామీదారును హెచ్చరిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది. కాల్లేటరల్ సెక్యూరిటీ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ విధంగా ఉన్నవి.

(రూ